www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 19 | సోమవారం, 8 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 19 | MONDAY, JUNE 8, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## గురువు కోసం తెలంగాణకు ద్రోహం

- బనకచర్ల విషయంలో ప్రశ్నించింది బీఆర్ఎస్సేనని స్పష్టం
- రాష్ట్ర నీటి హక్కులపై ప్రభుత్వానికి సోయి లేదు
- కాంగ్రెస్ వచ్చాక ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్స్ తెచ్చారా?
- సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ధ్వజం

2లో..





## మూసీ ప్రక్షాళనను ఎలా

# అడ్డుకుంటారో చూస్తా..

> "గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేసుకున్నారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశామని యోగి చెప్పుకున్నారు. మా మోడీ నదులను ప్రక్షాళన చేశారని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్నారు. మూ సీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తు న్నారు. ఉప్పల్, నల్గొండ ప్రజలు మూసీ మురికితో ఇబ్బందులు పడుతున్నారు. రెండో స్థానం లోని హైదరాబాద్ మెట్రో 9వ స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు ప్రతిపాద నలు పంపితే కేంద్రం ఆమోదించట్లేదు. నాగోల్ నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు వెళ్లేలా మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు పంపాం. మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి"
>
> - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

### మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి

- వడ్లు కొనకపోతే ఈనెల 15 తరువాత కార్యాచరణ
- కిషన్‌రెడ్డి బిజెపిలో ఉంటూ.. బిఆర్ఎస్‌కు పనిచేస్తున్నారు!
- ఇప్పుడు అభివృద్ధికీ ఆయనే అడ్డుకుంటున్నారని ఆరోపించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీ విభజన
- ఉప్పల్ భగాయత్‌లో పర్యటన.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 7:** మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మా మోదీ నదులను ప్రక్షాళన చేశారని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను ఢిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో సగం వడ్లు మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో మొత్తం ధాన్యం కొని, తెలంగాణలో మాత్రం సగం కొంటున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం ఎందుకు కొనరో చూస్తామన్నారు. కిషన్‌రెడ్డి బీజేపీలో ఉంటారని, ఇతర పార్టీకి సహకరిస్తారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీలో ఉండి కేటీఆర్‌కు సహకరిస్తారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారన్నారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజలు కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలకు పనిచేయనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 15 తర్వాత తమ కార్యచరణ మారుతుందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఎందుకు ఇవ్వరో, ట్రిపుల్‌ఆర్‌కు నిధులు ఎందుకివ్వరో, మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తామన్నారు. మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో పనులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రెండో విడతలో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళన రెండో విడత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని మూడుగా విభజించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విభజించామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిగతా 2లో..

# మూడు నెలలైనా నిలబడుతారా?

- 6 నెలలు విమర్శలకు దూరంగా ఉండాలనుకున్నాం
- ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి
- టివికె ప్రభుత్వంపై డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తీవ్ర విమర్శలు
- వీసీకే మాజీ ఎమ్మెల్యే పనైయూర్ బాబు, ఆయన మద్దతుదారులు స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరిక



**చెన్నై, జూన్7:** తమిళనాడులోని టీవీకే ప్రభుత్వంపై డీఎంకే నేత స్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నూతనంగా కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం కనీసం మూడు నెలలైనా నిలబడుతుందా? అని ప్రశ్నించారు. ప్రస్తుత టీవీకే ప్రభుత్వం తీరుతెన్నుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అయితే, టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 6 నెలల పాటు విమర్శలకు దూరంగా ఉండాలని అనుకున్నామని, కానీ, రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీకే ప్రభుత్వం అస్పష్టమైన స్థితిలో నడుస్తోందని పేర్కొన్నారు. చెన్నైలో వీసీకే మాజీ ఎమ్మెల్యే పనైయూర్ బాబు, ఆయన మద్దతుదారులు స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ ఈ మేరకు మాట్లాడారు. ఇప్పటికే చాలామంది కొత్త ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని స్టాలిన్ పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచే డీఎంకే, 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం క్షేత్రస్థాయిలో చర్యలు మొదలు పెట్టిందని వెల్లడించారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం, ప్రాంతీయ సమావేశాలు నిర్వహించడం వంటి జాగ్రత్తలు తీసుకున్నా అధికారంలోకి రాలేకపోయామని నిర్వేదం వ్యక్తం చేశారు. కానీ కొందరు మాత్రం ఓటర్లను కలవకపోయినా, బూత్ ఏజెంట్లను నియమించకపోయినా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని పరోక్షంగా విజయ్‌ను ఉద్దేశిస్తూ స్టాలిన్ అన్నారు. అటువంటి మిగతా 2లో..



## విద్యార్థులకు శుభవార్త

### తెలంగాణలో వేసవి సెలవుల పొడిగింపు

- జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభం
- 13న రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 7:** తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. వేసవి సెలవులను పొడిగించింది. జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. జూన్ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు చేశారు. జూన్ 13 రెండో శనివారం సెలవుకు బదులు జులై 11న తరగతులు నిర్వహించనున్నారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. పాఠశాలల పున:ప్రారంభ తేదీలకు సంబంధించి పలు వర్గాల నుంచి ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞప్తులను మిగతా 2లో..

## ఈ ఏడాది తగ్గనున్న వృద్ధి

- గతేడాది 7.7 శాతం వృద్ధి..
- ఈ ఏడాది 6.5 శాతానికే పరిమితం కావొచ్చని
- పెరుగుతున్న ముడిచమురు ధరలు, పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు, ఎల్‌నినో ప్రభావమే కారణం?

**న్యూఢిల్లీ, జూన్ 7:** గత ఆర్థిక సంవత్సరంలో 7.7 శాతం వృద్ధితో భారత ఆర్థిక వ్యవస్థ బలమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ వేగం కొంత తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. డోలట్ క్యాపిటల్, ఐసీఐసీఐ గ్లోబల్ మార్కెట్స్ అంచనాల ప్రకారం, జీడీపీ వృద్ధి సుమారు 6.5 శాతానికి పరిమితం కావచ్చు. పెరుగుతున్న ముడిచమురు ధరలు, పశ్చిమాసియాలో కొనసాగుతున్న మిగతా 2లో..




## హిట్లర్ ఆదర్శం కనుకే..

# అరాచకం

- సిఎం రేవంత్ ఫాసిస్టు మనస్తత్వం బయటపడింది
- మాకు అంబేద్కర్, మహాత్మా గాంధీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆదర్శం
- హిట్లర్ ఆదర్శమన్న సిఎం రేవంత్ తీరును కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా?
- 'ఎక్స్' వేదికగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 7:** ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నియంత హిట్లర్ ఆదర్శం కాబట్టే రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అరాచకాలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో..

## నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై

# ఇంకా పుట్టలేదు

- రేవంత్ రెడ్డి లాగా నేను పది పార్టీలు మారలేదు
- నా పుట్టుక బిజెపిలోనే.. మరణం ఆ పార్టీలోనే..
- కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు
- ముఖ్యమంత్రి మాటలను తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తోంది
- సిఎం రేవంత్ వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్

2లో..



## నేటి నుంచి చేప ప్రసాదం పంపిణీ

- ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ..
- హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పంపిణీ కార్యక్రమం
- ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- నగరవాసులకు ట్రాఫిక్ పోలీసుల అలర్ట్

2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
8 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 19
Follow:




# ఈ ఏడాది తగ్గనున్న వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

భౌగోళిక ఉద్రిక్తతలు, ఎల్‌నినో ప్రభావంతో బలహీన రుతుపవనాల వల్ల వృద్ధి నెమ్మదిస్తుందని బ్రోకరేజ్ సంస్థలు పేర్కొన్నాయి. ముఖ్యంగా చమురు దిగుమతి ఖర్చులు అధికంగా ఉండటంతో ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగి వినియోగదారులపై భారం పడే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అలాగే బలహీన రుతుపవనాలు వ్యవసాయ రంగ వృద్ధిని దెబ్బతీయడంతో పాటు గ్రామీణ డిమాండ్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే పరిస్థితి పూర్తిస్థాయిలో ప్రతికూలంగా లేదని నిపుణులు చెబుతున్నారు. 2025–26లో ప్రైవేట్ వినియోగం, ప్రభుత్వ మౌలిక సదుపాయాల వ్యయం, ప్రైవేట్ పెట్టుబడులు బలంగా ఉండటంతో ఆర్థిక వ్యవస్థకు మంచి ఊపు లభించింది. సేవల రంగం 9.3 శాతం, తయారీ రంగం 10.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2026–27లో కూడా వినియోగం, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ వృద్ధికి ప్రధాన ఆధారాలుగా కొనసాగవచ్చని అంచనా. అయితే ఎగుమతుల మందగించడం, పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, వ్యవసాయ రంగంపై వాతావరణ ప్రభావం వంటి అంశాలు వృద్ధి వేగాన్ని కొంత తగ్గించే అవకాశముందని బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి.

# నేడు, రేపు చేప మందు పంపిణీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 7:

ప్రతి ఏడాది ఆస్తమా రోగులకు ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి సమయం ఆసన్నమైంది. జూన్ 8, 9 తేదీల్లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది లాగానే ఈసారీ వేలు, లక్షల మంది వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. చేప మందు తీసుకుంటే ఆస్తమా తగ్గుతుందనే నమ్మకంతో తండోపతండాలుగా వస్తుంటారు. అయితే, చేప మందు కోసం వచ్చే వారికి, అలాగే నగర వాసులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ జారీ చేశారు. ఈ రెండు రోజులు ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ ఎంజే మార్కెట్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను పోలీసులు అబిడ్స్, నాంపల్లి జీపీవో (జనరల్ పోస్ట్ ఆఫీస్) వైపు మళ్లించనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగం బజార్ నుంచి నాంపల్లి వైపు వెళ్లే వాహనాలను అలస్కా జంక్షన్ వద్ద దారుసలాం, ఏక్ మినార్ వైపునకు మళ్లిస్తారు. ఎంజే మార్కెట్– తాజ్ ఐలాండ్ మధ్య ప్రైవేట్, భారీ రవాణా వాహనాలకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆ మార్గంలో వచ్చే వాహనాలను ఎంజే మార్కెట్, ఏఆర్ పెట్రోల్ బంక్ నుంచి జీపీవో వైపునకు మళ్లించనున్నారు. నాంపల్లి వైపు నుంచి చేప ప్రసాదం కోసం వచ్చే కార్లు వంటి నాలుగు చక్రాల వాహనదారులు తమ వాహనాలను గృహ కల్ప, గగన్ విహార్, చంద్ర విహార్ వద్ద పార్క్ చేయాలి. వాహనాల పార్కింగ్ అనంతరం గేట్ నంబర్ 2 నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోకి కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. అలాగే ఎంజే మార్కెట్ నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు మనోరంజన్ కాంప్లెక్స్‌లో తమ వాహనాలను పార్క్ చేయాలి. కాగా, నాంపల్లి నుంచి వచ్చేవారు షెజాన్ హోటల్ పక్కన ఉన్న భీమ్ రావు బడా సమీపంలో పార్క్ చేసుకోవాలి. షెజాన్ హోటల్ ముందు ట్రాఫిక్ పోలీసులు ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే అన్ని ఆర్టీసీ బస్సులు, వ్యాన్‌లను కేంద్ర గిడ్డంగుల సంస్థ(CWC) పార్కింగ్ ప్రాంతంలో నిలుపుతారు. ఎంజే మార్కెట్ నుంచి వచ్చే బస్సులు, వ్యాన్‌లకు చివరి స్టాప్ గాంధీ భవన్ బస్ స్టాప్. అదేవిధంగా, నాంపల్లి నుంచి బస్సులు, వ్యాన్‌లలో వచ్చే ప్రయాణికులు గృహ కల్ప బస్ స్టాప్ వద్ద దిగి, కాలినడకన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ గేట్ నంబర్ 2 ద్వారా లోపలికి వెళ్లాలి. ఎంజే మార్కెట్ నుంచి వచ్చే వీఐపీ పాస్ వాహనదారులందరూ గాంధీ భవన్ వైపునకు వెళ్లాలి. అదాబ్ హోటల్ లేన్ వద్ద ఎడమవైపునకు తిరిగి గేట్ నంబర్ 1, సీడబ్ల్యూ గేట్ మీదుగా వీఐపీ ఎంట్రీ గేట్‌నకు చేరుకోవాలి. నాంపల్లి నుంచి వచ్చేవారు గాంధీ భవన్ వద్ద యూటర్న్ తీసుకుని, సీడబ్ల్యూ గేట్ వైపు ఎడమవైపునకు తిరిగి వీఐపీ ఎంట్రీ గేట్‌లోకి ప్రవేశించాలి. వీఐపీ వాహనాలన్నింటినీ కేటాయించిన పార్కింగ్ ప్రాంతంలోనే పార్క్ చేయాల్సి ఉంటుంది.

# మూసీ ప్రక్షాళనను ఎవరు అడ్డుకుంటారో చూస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఓఆర్ఆర్ లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ఉన్నారన్న సీఎం, అంతమంది జనాభాకు సదుపాయాలు కల్పించడమం టే ఆషామాషీ కాదన్నారు. ప్రజల సౌలభ్యం కోసమే ఉప్పల్‌లో మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంపీగా చేయలేని పనులన్నీ ఇప్పుడు సీఎంగా ఉండి చేసేందుకు సిద్ధమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలన్నారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని వివరంచారు. బండారు రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటు చేద్దామని రేవంత్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ సిటీగా హైదరాబాద్.. కేసీఆర్ హయాంలో సహకారం అందించకపోవడంతో మల్కాజ్‌గిరి ఎంపీగా.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు సీఎంగా మల్కాజ్‌గిరి అభివృద్ధిపై దృష్టిపెట్టానని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తే.. హైదరాబాద్ ఇంటర్నేషనల్ సిటీగా మారుతుందని తెలిపారు. ORR లోపల రూ.1.30 కోట్ల జనాభా ఉందని చెప్పారు. పరిపాలనా సౌలభ్యం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయింది..

హైదరాబాద్‌లో పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఇప్పుడు అభివృద్ధిపైనే దృష్టి పెడతామని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని ప్రస్తావించారు. పార్టీలు చూస్తే ఆ రకమైన నిర్ణయం



తీసుకునేవాళ్లమా..? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ కట్టుకున్నారని చెప్పుకొచ్చారు. తాము మూసీ ప్రక్షాళన చేసుకుంటామంటే అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయిందని తెలిపారు. మూసీ కాలుష్యం నల్గొండ ప్రజలను కాటేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రక్షాళనకు అనుమతులు తీసుకొస్తారా..?, లేదా,,? అని నిలదీశారు.

## మెట్రో విస్తరణ జరగాలా? వద్దా?..

భాగ్యనగరంలో మెట్రో విస్తరణ జరగాలా..? , వద్దా..? ఆలోచించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని అనుమతులు వచ్చాక ఇక్కడున్న కేంద్రమంత్రి ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. RRR ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో పండించిన ధాన్యం మొత్తాన్ని కొనాల్సిన.. బాధ్యత కేంద్రానికి, కిషన్‌రెడ్డికి లేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత కేంద్రంపై తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ చెప్పినట్లుగా కిషన్‌రెడ్డి వింటారని బీజేపీ నేతలే చెబుతుంటారని విమర్శించారు. ఒక్కరోజైనా తనను వెంటబెట్టుకుని కేంద్రమంత్రులను కలిశారా..? అని ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వొద్దనే మహారాష్ట్ర సీఎం.. తనను కలవకుండా తప్పించుకుని తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## క్యూర్ యాప్ ఆవిష్కరణ

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం, ఉప్పల్‌లో 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణం, ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థా పన చేసిన సీఎం, క్యూర్–1 మొబైల్ యాప్‌ను ఆవిష్కరిం చారు. ఈ యాప్ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్, నీటి బిల్లులను చెల్లించే అవకాశం కల్పించారు.

# గురువు కోసం తెలంగాణకు ద్రోహం

- బనకచర్ల విషయంలో ప్రశ్నించింది బీఆర్ఎస్సేనని స్పష్టం
- రాష్ట్ర నీటి హక్కులపై ప్రభుత్వానికి సోయి లేదు
- కాంగ్రెస్ వచ్చాక ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్స్ తెచ్చారా?
- సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 7:

ఏపీ సీఎం చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తెలిపారు. నీ గురువు కోసం తెలంగాణకు ద్రోహం చేస్తున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తన గురువుకు తొత్తుగా మారి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. మమ్మల్ని తిడితే పడతాం కానీ.. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తిడితే మేం పడతాం.. కానీ ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని తెలిపారు. గతంలో కృష్ణా, ఇప్పుడు గోదావరి నది నీటి విషయంలో తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరికి పూర్తిగా నీటిని మళ్లించి తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.



ఏపీ కుట్రలను ప్రశ్నించకుండా కాంగ్రెస్ నాయకులు సైలెంట్‌గా ఉంటున్నారని అన్నారు.

బనకచర్ల విషయంలో ప్రశ్నించింది బీఆర్ఎస్‌నే అని స్పష్టం చేశారు. మిగులు జలాలు లేనప్పుడు ప్రాజెక్టులు ఎలా కడతారని ప్రశ్నించామని తెలిపారు. ఇప్పుడు గోదావరి–నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు అని అంటున్నారని పేర్కొన్నారు. పోలవరం నుంచి గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించాలని చూస్తున్నారని అన్నారు. పోలవరం నుంచి మళ్లిస్తే తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. మా నీళ్లు మాకు ఇవ్వడానికి కొత్త డ్రామాలా అని మండిపడ్డారు. రాష్ట్ర నీటిహక్కులపై రేవంత్ ప్రభుత్వానికి సోయి లేదని హరీశ్‌రావు విమర్శించారు. చేతగాని ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్స్ తెచ్చారా అని ప్రశ్నించారు. 139 టీఎంసీలకు అనుమతులు వస్తాయా అని నిలదీశారు. పోలవరం–కావేరి లింక్ అయ్యాక.. గోదావరి మీద తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఫస్ట్ 968 టీఎంసీలకు అనుమతులు ఇచ్చాకే ఇంటర్ లింక్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ లింక్ చేసిన నీళ్లలో సగం తెలంగాణకు ఇవ్వాలన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. 139 టీఎంసీలకు గోదావరిలో సీడబ్ల్యూసీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గోదావరిలో 213 టీసీఎంసీలు నీళ్లు మనకు బొక్కపడతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు అనుమతి జరిగితే గోదావరిలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోరు..కానీ ఏపీ ప్రయోజనాలు పట్టించుకుంటారా అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

# మూడు నెలలైనా నిలబడుతారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉంటుందని తాను భావించట్లేదని తెలిపారు. ఇక, డీఎంకేలో కొత్తగా చేరిన వారికి స్టాలిన్ పలు సూచనలు చేశారు. పార్టీ నిర్వహించే అన్ని సంస్థాగత కార్యక్రమాల్లోనూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే, గతంలో అనుబంధం కలిగి ఉన్న పార్టీలను విమర్శించవద్దని సూచించారు. ఈ సందర్భంగా, పార్టీ వ్యవస్థాపకుడు సి.ఎన్. అన్నాదురై మాటలను ఉటంకిస్తూ, ప్రత్యర్థి తోటలోని మల్లెపూవునకు కూడా సువాసన ఉంటుందని అన్నా (అన్నాదురై) గొప్పగా చెప్పారు. కాబట్టి, ఎవరినీ తక్కువ అంచనా వేయాల్సిన అవసరం లేదు అని స్టాలిన్ దిశానిర్దేశం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వీసీకే తరపున చెయ్యూర్ నియోజకవర్గం నుంచి పనైయూర్ బాబు విజయం సాధించారు. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల విషయంలో పార్టీ నాయకుడు తిరుమావళవన్ పరస్పర విరుద్ధమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచుగా తన వైఖరిని మారుస్తున్నారని ఆరోపిస్తూ ఆయన వీసీకేను వీడారు. మరోవైపు, తమిళనాడులో టీవీకే ఎక్కువ కాలం అధికారంలో ఉండదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి వ్యాఖ్యానించారు. కుర్చీకి ఉన్న నాలుగు కాళ్లలో రెండు విరిగిపోతే అది ఎలాగైతే కుప్పకూలిపోతుందో, టీవీకే ప్రభుత్వం కూడా అలాగే కూలిపోతుందని విమర్శించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. అంతేకాదు, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఒక్క నియోజకవర్గంలో కూడా ఆ పార్టీ గెలవలేకపోయింది. టీవీకే కుర్చీకి రెండు కాళ్లు మాత్రమే ఉన్నాయి. మిగిలిన రెండు కాళ్లు డీఎంకే కూటమిలో గెలిచిన పార్టీలకు చెందినవి. కాబట్టి ఆ పార్టీలు ఎప్పుడైనా విడిపోవచ్చు అని పళనిస్వామి వ్యాఖ్యానించారు. అలాగే, టీవీకే నాయకుడు ఆవేశపూరిత ప్రకటనలు చేయడం మానుకోవాలని పళనిస్వామి అన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో 436 పథకాలను అమలు చేస్తామని ప్రకటించారని, అయితే, ఆ పథకాలు ఏ శాఖలకు చెందినవి అనే విషయంపై ఎటువంటి వివరాలు వెల్లడించలేదని తెలిపారు. కేవలం పథకాలను ప్రకటించడం ద్వారా టీవీకే ప్రజలను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పళనిస్వామి రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తనను భారీ మెజారిటీతో గెలిపించిన ఎడప్పాడి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా వెళ్లి వారిని కలిశారు. అవిశ్రాంతంగా కృషి చేసిన అన్ని కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో గెలిచిన పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండదని వ్యాఖ్యానించారు. ఓటమిని చవిచూసిన పార్టీ కూడా భవిష్యత్తులో అధికారాన్ని చేజిక్కించుకోవచ్చునని, ప్రజల మద్దతుతో అన్నాడీఎంకే కచ్చితంగా తిరిగి అధికారాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్కూల్ రీఓపెనింగ్ తేదీల్లో మార్పు విషయాన్ని అన్ని జిల్లాల డీఈవోలు, ప్రధానోపాధ్యాయులు గమనించాలని సూచించారు. సర్కారు బడులు, జూనియర్ కళాశా లల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలు చేయా లని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా ప్రభుత్వ పాఠశాలల సమాచారం ప్రీ ప్రైమరీ విద్యలో చేరిన వారి నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థుల వరకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఒకచోట అ ల్పాహారం తయారు చేయించి అన్ని పాఠశాలలకు పంపేందు కు వీలుగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ఏపీలో హరే రామ సంస్థ పలు పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండి పంపుతున్నారు. ఈ విధానాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఇంటర్ మీడియట్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. క్యూర్ (క్యూర్–కోర్ అర్బన్ ఎకానమీ) పరిధిలో 529 చోట్ల యూకేజీ విద్యను అమలు చేయనున్నా రు. అత్యధికంగా హైదరాబాద్ నగరంలో 275, మేడ్చల్–మ ల్కాజిగిరిలో 145 చోట్ల కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో శిశు విద్య పాఠశాలల సంఖ్య 4,131కు చేరుకోనుంది. గత విద్యా సంవత్సరంలో 1000 బడుల్లో యూకేజీ తరగతులను ప్రారంభించారు. రాష్ట్ర బడ్జెట్ సంద ర్భంగా ప్రభుత్వం 2 వేల నుంచి 2,500 పాఠశాలల్లో కొత్తగా పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడతామని ప్రకటించిన విషయం విదితమే.

# నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై ఇంకా పుట్టలేదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 7:

“నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు..నేను మీలాగ పది పార్టీలు మారలేదు..” అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పొలిమేరలో అడుగు పెట్టనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తరహాలో తాను పది పార్టీలు మారలేదని, బిజెపిలో పుట్టానని, చనిపోయేది కూడా బిజెపిలోనేనని అన్నారు. తనను పొలిమేరలో అడుగు పెట్టనీయకుండా అడ్డుకునేటోడు ఈ గడ్డపై ఆపేటోడు పుట్టలేదని ఆయన ఆగ్రహంగా అన్నారు. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ కలలో కూడా రాహుల్ ప్రధాని కాలేరని ఆయన తెలిపారు.తాను రేవంత్ రెడ్డి తరహాలో పది పార్టీలు మారలేదని విమర్శించారు. తనది నిబద్ధత గల రాజకీయ ప్రస్థానమని.. తాను ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునన్నారు. బిజెపిలో పుట్టాను, ఇందులోనే కొనసాగుతాను..చివరకు చనిపోయేది కూడా ఈ పార్టీలోనేని కిషన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సిఎం రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నానని అన్నారు. తన గురించి ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గమనిస్తోందని, రాష్ట్రానికి తాను చేసిన సేవలకు రేవంత్ రెడ్డి సర్టిఫికేట్ అవసరం లేదన్నారు. కేంద్ర మంత్రిగా తెలంగాణ కోసం తాను తీసుకొచ్చిన ప్రాజెక్టులు, నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు బాగా తెలుసునని ఆయన చెప్పారు.

# హిట్లర్ ఆదర్శం కనుకే.. రాష్ట్రంలో అరాచకం

(మొదటి పేజీ తరువాయి)

కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు లో జరిగిన ఓ కాంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థకు, దాని పనితీరుకు జర్మనీ నియంత ఆడాల్ఫ్ హిట్లర్ చర్యలే స్ఫూర్తి అని ముఖ్యమంత్రి బహిరంగంగా ఒప్పుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారురేవంత్ రెడ్డి నిరంకుశ, ఫాసిస్ట్ మనస్తత్వం ఇప్పుడు దేశం మొత్తానికి అర్థమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా ఒక అస్సాసినేషన్ ఏజెన్సీ (హంతక ముఠా) లాంటిది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు నియంతలను పూజిస్తారు, పేదల ఇళ్ల కూల్చివేతలను గొప్పగా చెప్పుకుంటూ మురిసిపోతారని, తెలంగాణ ప్రజలకు మీ నియంత నైజం ముందే తెలుసు అని, ఇప్పుడు మీ నోటితోనే మీ ఫాసిస్ట్ ఆలోచనలను దేశం మొత్తానికి స్పష్టం చేసినందుకు ధన్యవాదాలు అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హింసాత్మక, కూల్చివేతల ధోరణిని తప్పుబడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మార్కు హిట్లర్ తరహా తెలివితేటలు తమకు లేవని పేర్కొన్నారు. తాము రేవంత్ రెడ్డి లాగా హిట్లర్ ఆలోచనలు చేసేంత తెలివైనవాళ్లం కాదు అని అన్నారు. అందుకే తమ పదేళ్ల పరిపాలనను తాము డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో, మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలల ఆశయాల ప్రాతిపదికన నడిపించామని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నియంత హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని ప్రకటించడాన్ని కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా..? అని ప్రశ్నించారు. పేదలు, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడమే ధ్యేయంగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి నియంతృత్వ పోకడలపై తెలంగాణ సమాజం తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.




# వేగంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు..



## వచ్చే 4 రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, జూన్ 7 వార్తా వేదిక సూర్య :
నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నాయి. దీనిప్రభావంతో చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి ఓ మోస్తరు భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పశ్చిమ-దక్షిణ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది.

ఈనెల 10వతేదీ వరకు హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. నాలుగు రోజులు నగరంలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, యాదాద్రి -భువనగిరి జిల్లాల్లో మోస్తరు వర్షా లు కురిసినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వనపర్తి జిల్లా ఏదుల మండలంలో అత్యధికంగా 5.08 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూరులో 4.73 సెంటీమీటర్లు, చౌదాపూర్‌లో 3.58, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 4.06, రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.44, వనపర్తి జిల్లా రేవెల్లిలో 3.38, పన్గల్‌లో 2.72, జోగులాంబ గద్వాల జిల్లా అ లంపూర్‌లో 2.56, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2.48సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## గాలీవాన బీభత్సం
### ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం
### కల్లాల్లో తడిసిన జొన్నలు
### ఎగిరిపోయిన ఇంటిపైకప్పులు

సిరికొండ, జూన్ 7: వార్తా వేదిక సూర్య
ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలుచోట్ల చెట్లు విరిగి రోడ్లపై పడగా, మరికొన్ని చోట్ల ఇండ్లపైకప్పులు ఎగిరిపడ్డాయి. పోతంగల్ మండలం తిర్మలాపూర్, కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్‌లో పలువురి ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. మరికొందరి ఇండ్లపై చెట్లు పడగా ఇంట్లో ఉన్న సామాన్లు ధ్వంసమయ్యాయి. కొందరు తమ ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరిందని వాపోయారు. ఎత్తొండ క్యాంప్‌లో ఓ తాటిచెట్టుపై పిడుగు పడింది.
గాంధారి మండలం బూర్గుల్ గ్రామంలో ఈదురు గాలులకు కంపోస్ట్ షెడ్డు కూలిపోయింది. గాంధారి మండలంతోపాటు బిచ్కుంద మండలంలోని పలు గ్రామాల్లో కల్లాలు,కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచిన జొన్న కుప్పలు వర్షానికి తడిసిపోయాయి. పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. జొన్నల కుప్పల వద్దకు వర్షపు నీరు చేరకుండా కాలువలు తీసి తంటాలు పడ్డారు. ఈదురుగాలులకు బిచ్కుంద-బాన్సువాడ రహదారిపై చెట్లు నేలకొరిగాయి. దీంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సిరికొండలో మూడు గంటలపాటు వర్షం కురిసింది.



## యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా సూర్కంటి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

చౌటుప్పల్, జూన్ 7 వార్తా వేదిక సూర్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా మందోళ్ల గూడెం గ్రామ ఉప సర్పంచ్ సూర్కంటి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు చోట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన సూర్కంటి శ్రీధర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్కంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచ్‌లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.
ముఖ్య అతిథి చోట్ల కార్తీక్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల సంక్షేమం కోసం ఫోరం బలోపేతానికి శ్రీధర్ రెడ్డి నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్‌లు, నాయకులు సూర్కంటి శ్రీధర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.
సూర్కంటి శ్రీధర్ రెడ్డి ఎన్నిక ఉప సర్పంచ్‌ల ఐక్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ జూన్ 7 వార్తా వేదిక సూర్య



టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ అనుబంధమైన నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డిని నియమిస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీతో పాటు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుంభం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి,వివిధ హోదాలలో ఉన్న సంఘం బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ హాలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదరి యాదగిరి, ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సంఘం బలోతమే లక్ష్యంగా, అందరి సహకారంతో ముందుకు సాగుతాననీ తెలిపారు.జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక అయిన కుంభం ఇంద్రసేనారెడ్డికి మండల, జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



చండూరు, వార్త వేదిక సూర్య
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేజ్ టూ లో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలుగా కావస్తున్నా 6 గ్యారంటీల్లో ఒక్క హామీని నెరవేర్చారని, మిగతా ఐదు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు నెలకురూ. 2500, భూమి లేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికిరూ. 12 వేలు, నిరుద్యోగ భృతి,రూ. రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేజ్ వన్ లో అనర్హులకు, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేశారని, పేజ్ -2 లోనైనా మునుగోడు ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అర్హులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి



చౌటుప్పల్ జూన్ 7 వార్తా వేదిక సూర్య
రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద నిరవధిక సమ్మెలో పాల్గొని సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ప్రమాద బీమా, విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు, ప్రతి భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలని కోరారు. వివాహ కానుకలు వంటి సంక్షేమ పథకాల నిధులను ఆలస్యం చేయకుండా అందజేయాలని అన్నారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు, కనీస వేతనాలను పెంచి అమలు చేయాలని, కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి కోరారు. నిర్మాణ సామాగ్రి ధరలు పెరుగుదల కారణంగా కార్మికుల జీవనం మరింత భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా, గుణముని రాములు, కలకుంట్ల శివ, నెల్లికంటి నరసింహ, సీమ కండ్ల శ్రీరాములు, మాండారి మార్క్, జాజుల బిక్షపతి, గజ్జల రాజు, ఉబ్బు యాదయ్య, సుక్క యాదయ్య, సువర్ణ, దుర్గం గాలయ్య, ఉదరి రామచంద్రం, పాల్గొనడం జరిగింది.



VVS_PAGE04_Mana Telengana-685-Main.qxd 08-06-2026 05:56 Page 1

4 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedikasurya.com
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
జూన్ 8, 2026
సంపుటి : 2 సంచిక : 19
Follow:

# పన్నులు వసూలు చేయడంలో వేగం... సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం..!



**- 40 వేల ఇళ్లకు ఒక్క డ్రైనేజీ మిషన్ కూడా లేకపోవడం సిగ్గుచేటు**

**- ప్రజల ప్రాణాల కంటే అధికారుల నిర్లక్ష్యమే ముఖ్యమా..?**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :
జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్ 121, 122, 123ల్లో సుమారు 40 వేలకుపైగా ఇళ్లు ఉండగా, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణకు సరిపడా యంత్రాలు లేకపోవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఉన్న ఒక్క డ్రైనేజీ క్లీనింగ్ మిషన్ కూడా రెండు నెలలుగా పనిచేయకపోయినా, దానిని మరమ్మతు చేయించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల పన్నులు వసూలు చేసే జీహెచ్ఎంసీకి, మూడు డివిజన్ల ప్రజల అవసరాలకు సరిపడా డ్రైనేజీ మిషన్లు ఏర్పాటు చేసే సామర్థ్యం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ప్రజలు ఫిర్యాదులు చేస్తే ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేశాం అనే సమాధానం చెప్పడం తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైంది. డ్రైనేజీలు పొంగిపొర్లితే, మురుగు నీరు రోడ్లపైకి వస్తే, అంటువ్యాధులు వ్యాపిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడిగా సమావేశాలు పెట్టడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పన్నులు కట్టమని ప్రజల వెంటపడే అధికారులు, సమస్యలు పరిష్కరించమంటే ఎందుకు కనిపించరు? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధి కారులు స్పందించి, డ్రైనేజీ మిషన్లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు

# చెరువుల తలపిస్తున్న రహదారి..



**ప్రజలకు నిత్య నరకయాతన**

**- 294 పిల్లర్--కెన్‌వర్క్ అపార్ట్‌మెంట్ మార్గంలో వర్షపు నీటి నిల్వ**

**- హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించాలని స్థానికుల డిమాండ్**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ పరిధిలోని 294 పిల్లర్ నుండి కెన్‌వర్క్ అపార్ట్‌మెంట్, భవాని కాలనీ, ప్రేమావతి నగర్‌కు వెళ్లే ప్రధాన లింక్ రహదారి ప్రస్తుతం చెరువును తలపించేలా మారింది. నిన్న కురిసిన వర్షానికి భారీగా చేరిన నీరు ఇప్పటికీ అలాగే నిలిచిపోవడంతో పాదచారులు, విద్యార్థులు, ఉద్యోగులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ రహదారి ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా ఉండటంతో పాటు వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే కీలక మార్గంగా ఉంది. ప్రతిరోజూ వేలాది మంది ఈ మార్గాన్ని వినియోగిస్తున్నప్పటికీ, వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. స్థానికుల వివరాల ప్రకారం, గతంలో ఈ ప్రాంతంలో వర్షపు నీరు వెళ్లేందుకు సహజ మార్గం ఉండేది. అయితే ఇటీవల ఆ మార్గాన్ని మూసివేయడంతో నీరు బయటకు వెళ్లే అవకాశం లేక రహదారిపైనే నిలిచిపోతోందని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చిన్న వర్షానికే రోడ్డంతా జలమయం అవుతోందని, వాహనాలు తరచూ నిలిచిపో తున్నాయని చెబుతున్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదా రులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో నీటి లోతు అంచనా వేయలేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రవాణా, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాల యాలకు అనుసంధానమైన ఈ ప్రధాన మార్గంలో నెలకొన్న సమస్యను హైడ్రా అధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులు తక్షణమే పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపా లని స్థాని కులు విజ్ఞప్తి చేస్తున్నారు. నీటి పారుదల వ్యవస్థను పునరు ద్ధరించి రహదారిని సాధారణస్థితికి తీసుకురావాలని కోరుతున్నారు

# ఓటరు జాబితాల సవరణలో బీఎల్ఏ-2ల పాత్ర కీలకం: 'సార్ ' రాష్ట్ర ఇన్‌చార్జ్ కొత్త సోల్కర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) కార్యక్రమంపై బీఎల్ఏ-2లు, బూత్ స్థాయి కార్యకర్తలు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల పాత్రను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సార్ రాష్ట్ర ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే అవకాశం ఉంటుందని




పేర్కొన్నారు.

బీఎల్ఏ-2లు, బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని, కొత్త ఓటర్ల చేర్పు, చిరునామా మార్పులు, వివరాల సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే ఓటరు జాబితాలు మరింత సమగ్రంగా తయారవు తాయని తెలిపారు. సార్ కార్యక్రమం విజయవంతం కావడం వల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సోల్కర్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సార్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సంకల్పించారు. ఈ సమావేశంలో సార్ రాష్ట్ర ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, జోగి రావి, సదానందం, డివిజన్ ప్రధాన కార్యదర్శి సదల రాజశేఖర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరుబయట నిద్రిస్తుండగా పాము కాటు..

**చికిత్స పొందుతూ చిన్నారి మృతి**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండలం కాచారం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఓ కుటుంబం తమ వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటూ అక్కడే ఏర్పాటు చేసిన గదిలో నివాసం ఉంటోంది. వేసవి కాలం కావడంతో కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో ఓ చిన్నారిని పాము కాటువేసింది. పాము కాటుకు గురైన చిన్నారిని కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం నగరంలోని నీలపుర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిన్నారి మృతితో కాచారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఎన్ఎమ్ఎమ్ఎస్--2026లో మనికొండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**- ఆరుగురు విద్యార్థులకు ప్రతిభా ఉపకార వేతనం.. పాఠశాలకు మరో గౌరవం**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :
మనికొండ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ ప్రతిభా--ఆర్థిక సహాయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎమ్ఎమ్ఎస్--2026) లో ప్రతిభ కనబర్చి విశేష విజయాన్ని సాధించారు. ఈ పరీక్షలో పాఠశాల నుంచి మొత్తం ఆరుగురు విద్యార్థులు అర్హత సాధించడం విశేషంగా నిలిచింది. అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.12 వేల ఉపకార వేతనం అందజేస్తుంది. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి దోహదపడటంతో పాటు వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. అర్హత సాధించిన విద్యార్థులు

ఎం. వాసవ్, టి. భార్గవి, ఎం. సాక్షి, డి. ప్రియ పి. విజయలక్ష్మి, చైతన్యలు అర్హత సాధించారు. ఈ సందర్భంగా మనికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి



పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన మాజీ ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినం దించింది. వారి మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారని పేర్కొంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఉంటే జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని మనికొండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు.







# రాజేంద్రనగర్ డివిజన్‌లో' 'సార్ 'కార్యక్రమంపై కీలక సమావేశం

**- ప్రజాస్వామ్య బలోపేతానికి 'సార్ 'కార్యక్రమం కీలకం**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :



ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటరు హక్కుల పరిరక్షణ, ఓటరు జాబితాల పటిష్టీకరణ లక్ష్యంగా రాజేంద్రనగర్ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) కార్యక్రమంపై బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశానికి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే కీలక బాధ్యత అని పేర్కొన్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితా నుండి మిస్ కాకుండా చూసే బాధ్యత బీఎల్ఏ-2లు, బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, తప్పుల సవరణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతి కుటుంబాన్ని సంప్రదిస్తూ జాబితాలను పక్కాగా రూపొందించాలని సూచించారు. ప్రజలలో అవగాహన పెంచి, ఓటు హక్కు విలువను తెలియజేయాలని పిలుపునిచ్చారు.. సార్ కార్యక్రమం విజయవంతం కావాలంటే పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి బూత్‌ను ఆదర్శ బూత్‌గా తీర్చిదిద్దాలని నాయకులు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డ బి ఎల్ ఎ -1 పి. మల్లేష్ యాదవ్, సార్ జిల్లా కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, సార్ జోనల్ ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు రవి , సాధానంద్, బీసీ మోర్చా నాయకులు హరికిషన్, ప్రధాన కార్యదర్శి సదాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త కుప్పలు..

**చూసీ చూడనట్లే జీహెచ్ఎంసీ అధికారులు!**

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడ ప్రాంతంలో గణేష్ విగ్రహాల తయారీ కేంద్రాల నుంచి వెలువడుతున్న చెత్త రోడ్లపై పేరుకుపోతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ గణేష్ మండపాలు, విగ్రహాల తయారీ కోసం ఏర్పాటు చేసిన షెడ్ల వద్ద నుంచి ప్రతిరోజూ వ్యర్థాలను రోడ్లపైనే పడేస్తుండటంతో పరిసరాలు చెత్త కుప్పలుగా మారుతున్నాయని నివాసితులు ఆరోపిస్తున్నారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే ప్లాస్టర్ అవశేషాలు, మట్టి, రంగుల వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తను సరైన విధంగా తొలగించకుండా రోడ్లపైనే వేయడం వల్ల ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడటమే కాకుండా దుర్వాసన, దోమల సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు స్పందించడం లేదని, సమస్యను చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెత్త నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్లపై చెత్త వేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.




# ఘనంగా టి. నరసింహరాజు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నవజీవన్ నగర్ కాలనీ సెక్రటరీ, కాలం నిఘా రిపోర్టర్ ఆర్ కే రాజు పటేల్

కూకట్ పల్లి జూన్ 07: (వార్త వేదిక సూర్య) :
ప్రజలకు అండగా నిలుస్తూ, చట్ట పరిరక్షణలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహ రాజు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పోలీసు సేవా పథకం అవార్డు గ్రహీతగా నిలిచిన నరసింహ రాజు పోలీసు శాఖలో ఆదర్శ అధికారిగా పేరు పొందారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి వెంటనే స్పందించే అధికారిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నేర నియంత్రణలో చొరవ, ప్రజల పట్ల మానవీయ దృక్పథం ఆయనను ఇతర అధికారుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి.

పోలీసు సేవ అనేది కేవలం ఉద్యోగం కాదని, ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత అని భావిస్తూ నరసింహ రాజు విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా



సమర్థవంతంగా వ్యవహరించడం, బాధితులకు ధైర్యం చెప్పడం, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండడం వంటి లక్షణాలు ఆయనకు ప్రజల్లో విశేష ఆదరణను తెచ్చిపెట్టాయి. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, యువతకు మార్గనిర్దేశం చేస్తూ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమైనవి. పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. తన హోదాకు మించి మానవత్వానికి విలువ ఇస్తూ, అవసరమైన వారికి సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటారని స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.

ఈసందర్భంగా నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ, కాలం నిఘా రిపోర్టర్ ఆర్ కే రాజు పటేల్ , హైదరాబాద్ సిటీ బ్యూరో వి. విష్ణుమూర్తి శుభోదయం న్యూస్ కుత్బుల్లాపూర్ రిపోర్టర్ ఎం. పీటర్, శుభోదయం న్యూస్ టి. నరసింహ రాజు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నరసింహ రాజు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, పోలీసు శాఖలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. ఆయన సేవాస్ఫూర్తి, నిజాయితీ, మానవీయ విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో టి. నరసింహ రాజు మరిన్ని విజయాలు సాధించి, ప్రజల అభిమానాన్ని మరింతగా చూరగొని, పోలీసు శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని కోరుతూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజాసేవే పరమావధిగా, నిజాయితీయే ఆయుధంగా, మానవత్వమే మార్గంగా ముందుకు సాగుతున్న టి. నరసింహ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు.



# భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం.. భర్త ఆత్మహత్య

### కుటుంబ కలహాలు ఒకరి ప్రాణాన్ని బలితీసుకున్నాయి

కూకట్ పల్లి, జూన్ 07 (వార్త వేదిక సూర్య) :
భార్య కాపురానికి రావడం లేదనే మనస్థాపంతో ఓ పూజారి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాద ఘటన సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఐడీపీఎల్ టౌన్‌షిప్‌లోని శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న కొండూరి కిషోర్ శర్మ (42) ఆదివారం మధ్యాహ్నం తన నివాసంలో ఫ్యాన్ హుక్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్యతో ఏర్పడిన విభేదాలే ఈ దారుణానికి కారణమని తెలుస్తోంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కిషోర్ శర్మ ఎనిమిదేళ్ల క్రితం పిఠాపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరి దేవిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం లేదు. అయితే, గత కొన్ని నెలలుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం మల్లేశ్వరి దేవి పుట్టింటికి వెళ్లిపోయింది. భార్యను కాపురానికి తీసుకురావడానికి కిషోర్ శర్మ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. భార్య దూరం కాలేదనే మనస్థాపంతో, తీవ్ర ఒత్తిడికి లోనైన కిషోర్ శర్మ.. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అఘాయిత్యానికి పాల్పడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి భైరవమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. భార్యాభర్తల మధ్య గొడవలకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# సమస్యల వలయంలో మైలార్దేవ్‌పల్లి డివిజన్

### డ్రైనేజ్, రోడ్లు, చెత్త, శ్మశాన వాటికల సమస్యలతో ప్రజల అవస్థలు
### - టీడీపీ నియోజకవర్గం నాయకుడు ఉస్కామూరి విజయ్ కుమార్

రాజేంద్రనగర్, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్దేవ్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని టీడీపీ నాయకుడు ఉస్కామూరి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని, గుంతలతో నిండిన రహదారులపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్ల పక్కన చెత్త పేరుకుపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ లోపించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడిం దన్నారు. శ్మశాన వాటికల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, రక్షణ గోడలు, షెడ్లు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీధి కుక్కల బెడదతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారని, అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయక రాత్రి వేళల్లో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపిస్తోం దని విమర్శించారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతి నిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీ లించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉస్కామూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# నల్లగండ్లలో భక్తిశ్రద్ధల నడుమ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర





### స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 07 (వార్త వేదిక సూర్య) :
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన జాతర ఉత్సవాలు, స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ -- పూజిత దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిక్కిరిసి పోయింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయం పరిసరాలు భక్తిరసంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వేల సంఖ్యలో హాజరైన భక్తులకు ప్రసాద విందును అందించారు. భక్తులు నిర్వాహకుల సేవా కార్యక్రమాలను అభినందిస్తూ స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఉదయ్, అరవింద్, గోపాల్ చౌదరి, రంగమోహన్, ఆదినారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు."భక్తి, సంప్రదాయం, సామాజిక సేవల సమ్మేళనంగా నల్లగండ్లలో జరిగిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి జాతర -- కళ్యాణ మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది."

# నార్త్ అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికైన మిర్యాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

### స్కై బ్యాంకెట్ హాల్‌లో వైభవంగా సన్మాన సభ
### - విశిష్ట అతిథిగా హాజరైన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, జూన్ 07 (వార్త వేదిక సూర్య) :
కూకట్‌పల్లి కెపిహెచ్బి 5వ ఫేజ్‌లోని స్కై బ్యాంకెట్ హాల్ వేదికగా జనసేన పార్టీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మాన సభ అట్టహాసంగా జరిగింది. జనసేన పార్టీ ఐటీ చైర్మన్ మిర్యాల శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నార్త్ అమెరికాకు ప్రత్యేక ప్రతినిధిగా ఎంపిక కావడం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరై, మిర్యాల శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, ఐటీ విభాగ ప్రతినిధులు శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

**-- పార్టీ బలోపేతంలో ఐటీ విభాగం కీలక పాత్ర.....**

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ ఎదుగుదలలో ఐటీ విభాగం అత్యంత కీలక బాధ్యతను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మిర్యాల శ్రీనివాస్ తన క్రమశిక్షణ, సమర్థవంతమైన నాయకత్వం, వ్యవస్థీకృత కార్యాచరణతో ఐటీ విభాగాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని ప్రశంసించారు.

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా పార్టీ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేయడంలో, అలాగే క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన



సేవలు ఎంతో విలువైనవని అన్నారు.

**సేవలకు దక్కిన గౌరవం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నార్త్ అమెరికాకు ప్రత్యేక ప్రతినిధిగా ఎంపిక కావడం మిర్యాల శ్రీనివాస్ అంకితభావం, కృషి, సామర్థ్యానికి దక్కిన గుర్తింపు అని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున పాల్గొన్న జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాయపాటి అరుణ, బొర్ర వెంకట అప్పారావు, వీర శంకర్ రావు, ఆర్డీఎస్ ప్రసాద్, అన్నపురెడ్డి వెంకటేశ్వర రావు, లిఖిత, కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్ కుమార్, పోలెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐటీ విభాగ ప్రతినిధులు, జనసైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో హాజరై మిర్యాల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. "పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం -- నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా మిర్యాల శ్రీనివాస్ ఎంపిక" అనే భావనతో నిర్వహించిన ఈ సన్మాన సభ జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మిర్యాల శ్రీనివాస్ కొత్త బాధ్యతల విజయవంతమైన నిర్వర్తనకు నాయకులు, కార్యకర్తలు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

### పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారులను ఆశీర్వదించిన బి.ఆర్ .ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ జూన్ 7 (వార్త వేదిక సూర్య ):-
కొండ మల్లేపల్లి మండలం పెండ్లి పాకాల కు చెందిన బీమనబోయిన మల్లయ్య యాదవ్ - మాధవి గార్ల కుమారులు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి లోని విజయ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, పెండ్లి పాకాల బి ఆర్ ఎస్ సీనియర్



నాయకులు రాంబాబు యాదవ్,తదితరులు పాల్గొన్నారు



# జూన్ 30న కొండమల్లేపల్లి లో నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం

### కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి
### నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారావు బిక్షపతి
### దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ తోటపల్లి కిరణ్
### కరపత్ర ఆవిష్కరణ

దేవరకొండ జూన్ 7 (వార్తా వేదిక సూర్య):-
దేవరకొండ నియోజకవర్గం ఎనిమిది మండలాల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ తోటపల్లి కిరణ్ అన్నారు. జూన్ 30న మంగళవారం ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లి లో సాయి కృప ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సర్వసభ్య సమావేశ కరపత్రాన్ని ఆదివారం కొండమల్లేపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలలో గ్రామ కమిటీలు మండల కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కుమ్మరుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో నిదానం పల్లి వెంకటస్వామి, నిమ్మనగోటి వెంకన్న, చిట్టిమల్ల ఆంజనేయులు, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, గణపురం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, నెల్లికంటి గోపి, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, బత్తుల ప్రసాద్, తోటపల్లి వెంకటేష్, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



దేవరకొండ జూన్ 7 ( వార్తా వేదిక సూర్య):-
కొండ మల్లేపల్లి మండలం కొలుముంతలపాడు గ్రామంలో సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఈ మహాసభలో వ్యవసాయ కార్మికుల ఉపాధి కూలీల ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ కూలీలకు నష్టం చేసే చట్టాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకొని ఐక్య ఉద్యమాలకు కార్యచరణ ఈ మహాసభలో తీసుకోవడం జరుగుతుంది ఇతర అనేక సమస్యలపై పోరాటానికి ఈ మహాసభ ఉపయోగపడునట్లు తెలిపారు ఈ మహాసభకు వ్యవసాయ కూలీలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మొగిల శ్రీనివాస్ సంఘం నాయకులు వాస్కుల యాదయ్య ఎన్ బాలనారి పార్వతమ్మ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ మంత్రాలమ్మ ఆలయనీ దర్శించుకున్న బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ జూన్ 7( వార్త వేదిక సూర్య):-
ఆదివారం రోజు తమ సొంత స్వగ్రామం సింగరాజు పల్లి తండ లో కొలువైన శ్రీ శ్రీ మంత్రాలమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతర గుడికి కావాల్సిన గిల్స్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది సింగ రాజు పల్లి గుట్ట మీద ఉన్న శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయానికి కావాల్సిన సామాగ్రి ఇప్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తండ వాసులు ఆలయ పూజారి కస్న, భావోజీ నార్యా, శంకర్, జిత్య, సొమ్లు, దీప్ల, హట్య , మంగు నాయక్, బిల్య నాయక్, రాగ్య, తవుర్య, ఇదయ్య, క్రాంతి, సతీష్, గోప, కిష్టు నాయక్, పాప, మోత్య, రాజు, చిన్న నాయక్, లాచిరామ్, దాన్గియ నాయక్, తదితరులు పాల్గొన్నారు

VVS_PAGE06_Mana Telengana-685-Main.qxd 08-06-2026 06:55 Page 1



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం జూన్ 8, 2026
సంపుటి : 2 సంచిక : 19
Follow:

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా




**రాష్ట్ర చరిత్రలో శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం**

**ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని విస్మరించొద్దు**

**తెలంగాణ సమాజంలో శ్రీకాంతాచారి జీవించే ఉన్నారు**

**తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ**



నల్లగొండ బ్యూరో, జూన్ 7 (వార్తా వేదిక సూర్య )

విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలి. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ స్పష్టం చేశారు. తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలుగా నియామకమైన ఆమెను విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు ఆమె హాజరైనారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు తన కుమారుడు దివంగత కాసోజు శ్రీకాంతాచారి సమాజంలో చిరస్మరణుడని తెలిపారు. తెలంగాణ సమాజం ప్రొఫెసర్ జయశంకర్ ను సైతం మరువద్దన్నారు. తన కుమారుడు కాసోజు శ్రీకాంతాచారి తెలంగాణలో ప్రజల గుండెల్లో రాష్ట్ర సాధనలో జీవించే ఉన్నారని కన్నీటి పర్యంతమయ్యారు. విశ్వబ్రాహ్మణ జాతి అభ్యున్నతి కోసం ప్రభుత్వంతో కొట్లాడైనా కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ముందుకు సాగుతుందన్నారు. తనను గౌరవించేలా అభినందన సభ ఏర్పాటు చేసిన సేవా సంస్థకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అద్దంకి లక్ష్మయ్య సన్మాన పత్రాన్ని అందజేశారు.

అంతకుముందు సభ ప్రారంభంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోము మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఏర్పాటు సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. కమిషన్ సభ్యురాలుగా నియామకమైనటువంటి శంకరమ్మ ను తెలంగాణలో ఇంతవరకు ఏ విశ్వబ్రాహ్మణ సంస్థ కూడా సత్కరించలేదని తామే తొలి పర్యాయం సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసోజు యాదగిరి చారి మాట్లాడుతూ.. సేవా సంస్థ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ నిరుపేద విద్యార్థులకు చేయితనిస్తూ చదివిపిస్తున్నామని అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను అక్కున చేర్చుకుని చూస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణ కులస్తులలో తమ పిల్లలకు పెండ్లిలు చేయడం కోసం ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులకు అండగా నిలిచేలా ప్రతి సంవత్సరం వధూవరుల పరిచయవేదికను నిర్వహిస్తూ ఎంతోమందికి కుదిరించుకొని వివాహాలు చేసామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని విశ్వబ్రాహ్మణులకు అవసరమయ్యే కార్యక్రమాలను నిర్వహించి అందరికీ అండగా ఉంటామన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు కాసోజు విశ్వనాథం, కొల్లోజు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహము అధ్యక్షుడు కూరెల్ల రమణాచారి తదితరులు మాట్లాడారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి పిఏ మధుసూదన్ రెడ్డిలు సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఆమెను గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఉత్సాహభరితంగా సాగిన వధూవరుల పరిచయ వేదిక...విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్గొండలో ఆదివారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి తమ పిల్లలతో తల్లిదండ్రులు హాజరై ఫోటోలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అనంతరం వేదికపై వధూవరుల ఫోటోలను బయోడేటాలను ప్రదర్శిస్తూ వివరాలను తెలియజేశారు.

విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ వివాహ పరిచవేదిక కన్వీనర్ పర్వతం నరేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ కోశాధికారి తరునోజు భీష్మాచార్య, మహిళ కార్యదర్శి పర్వతం శోభారాణి, విశ్రాంత అటవీశాఖ అధికారి ఎన్ వి రఘువీర్ ప్రతాప్, కంచనపల్లి షణ్ముఖ చారి, సేవా సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీపాద కృష్ణమాచారి, మాజీ గౌరవ అధ్యక్షులు కొండజు కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, దానోజు బ్రహ్మాచారి, కటకం వెంకటాచారి, కాసోజు శంకరాచారి, మనుమయ సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు సొల్లేటి రమేష్, చోల్లేటి కొండయ్య, రథం వెంకటరత్నం, పోలోజు శ్రీనివాస చారి, బౌరోజు రాఘవాచారి, సొల్లేటి వెంకటాచారి, ఉమారాణి, కూరెళ్ళ రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలి

గట్టుప్పల. జూన్7.వార్త వేదిక సూర్య:

నల్గొండ జిల్లా కేంద్రంలో ఇటీవల ఎన్టీఆర్ ఎన్టీఆర్ విగ్రహానికి ఈ నెల 5న రాత్రి నిప్పుపెట్టిన దుండగులను శిక్షించాలని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోస్కొండ వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన చాలా విచారకరమని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశలు కల్పించి వారి అభివృద్ధి కోసం కృషి చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టడం భాదాకరమన్నారు. ఉమ్మడి నల్గొండ కు ప్రత్యేక స్థానం కల్పించిన వ్యక్తి అని కొనియాడారూ.నిప్పు పెట్టిన దుండగులను పట్టుకొని విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పుట్టు వెంట్రుకల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ జూన్ 7 (వార్త వేదిక సూర్య ):-



ఆదివారం నాడు చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన జాలే నరసింహారెడ్డి గారి ప్రియా శిష్యుడు మద్దిమడుగు కృష్ణ అనూష గార్ల కుమారుడు (నాయనష్ ) గారి మద్దిమడుగు ఆంజనేయస్వామి వారి ఆలయ పరిధిలో జరిగిన పుట్టు వెంట్రుకల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారున్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి పిసిసి సభ్యులు పి ఎ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహా రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య, ఉప సర్పంచ్ రాజు, మాజీ ఉ ప సర్పంచ్ యాదయ్య, బందెల తిరుపతయ్య, వెంకులు, చాట్ల వెంకటయ్య, దండు అనిల్, దూల్ల వెంకటయ్య, నల్లగంటి రామస్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు



## పలువురిని పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, జూన్ 7 (వార్తా వేదిక సూర్య )

కేతపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన కొమిరిశెట్టి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా, నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య ఇటీవల మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

## అశోక్ రాథోడ్ మాతృ మూర్తి మృతి చాలా బాధాకరం

**బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

దేవరకొండ జూన్ 7 (వార్తా వేదిక సూర్య):-



నెరడుగొమ్ము మండలం లోని చర్ల తండా గ్రామానికి చెందిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రాథోడ్ గారి మాతృ మూర్తి మృతి చాలా బాధాకరం అని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. ఆదివారం అశోక్ రాథోడ్ మాతృ మూర్తి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయన వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన బీ .ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ జూన్ 7 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లెపల్లి మండలం లోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన బీమనబోయిన మల్లయ్య యాదవ్ - మాధవి గార్ల చిన్నారులు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మల్లెపల్లి పట్టణం లోని విజయలక్ష్మి ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు

# నాగేందర్ ఆశయాలను కొనసాగించడం అందరి బాధ్యత



నల్లగొండ బ్యూరో, జూన్ 7 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ లో 1988 లో శ్రీ శారద విద్యా మందిర్ ను స్థాపించి విద్యారంగానికి విశేష సేవలందించిన దివంగత విద్యావేత్త తుమ్రుగోటి నాగేందర్ స్ఫూర్తిదాయక వ్యక్తిత్వమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ శారద నాగేందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారక సభలో మాట్లాడిన ఎడ్ల సైదులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యావకాశాలు కల్పించడంలో నాగేందర్ గారి కృషి ఎనలేనిదని అన్నారు. విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమనే విశ్వాసంతో ఆయన జీవితాంతం పనిచేశారని కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్ సరళ నాగేందర్ మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలందించాలనే సంకల్పంతో ట్రస్ట్ ఏర్పాటైందని తెలిపారు. నాగేందర్ విలువలు, ఆదర్శాలను భావితరాలకు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి పాముల అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ, వేలాది మంది జీవితాల్లో వెలుగు నింపిన గురువుగా నాగేందర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు అందరూ తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ నాట్యాచార్యులు ఎస్.ఆర్. వెంకన్న మాట్లాడుతూ, విద్యా రంగంలో నాగేందర్ చూపిన అంకితభావం ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. యువతలో విలువలతో కూడిన విద్యను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, మల్లికార్జున్, ట్రస్ట్ సభ్యులు రవికుమార్, శంకర్, శిరీష తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నాగేందర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. సభలో టి. భాగ్యలక్ష్మి, పి. సుధా, శ్రీదేవి, ప్రదీప్ కుమార్, పుష్పగిరి, చైతన్య, మిర్యాల దుర్గాప్రసాద్, శివలింగం, కవిత, రజిని, శ్యామ్, జనార్ధన్, పావని తదితరులు హాజరయ్యారు. చివరగా ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, విద్యా సహాయం, ఆరోగ్య శిబిరాలు, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఏఐ వీడియోతో వినూత్నంగా బడిబాట



**ప్రచారం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉ దావత్ లచ్చిరాం**

**సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ పాఠశాలల విశిష్టతలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న హెచ్ఎం**

నల్లగొండ బ్యూరో, జూన్ 7 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉ దావత్ లచ్చిరాం బడిబాట కార్యక్రమంలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. సంప్రదాయంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడంతో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేకంగా ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) వీడియో రూపొందించి గ్రామ ప్రజలకు చేరవేస్తున్నారు. గ్రామాల వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేస్తున్న ఈ వీడియోలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, దాతల సహకారంతో ఏర్పాటైన ప్రత్యేక వసతులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య తో పాటు విలువలతో కూడిన బోధన అందుబాటులో ఉంది. తల్లిదండ్రులు అనవసరంగా ప్రైవేట్ పాఠశాలలపై వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలి" అని కోరారు.



అలాగే, ప్రస్తుతం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను విద్యారంగంలో వినియోగిస్తూ విద్యార్థులకు ఆకర్షణీయంగా, సులభంగా అర్థమయ్యే విధంగా గుణాత్మక విద్య అంది స్తున్నాం" అని తెలిపారు. స్వయంగా రూపొందించిన ఏఐ వీడియో ద్వారా బడిబాట ప్రచారం నిర్వహించడం పట్ల మండల విద్యాధికారిణి జి. శారద, గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య,ఉపసర్పంచ్ యలగపల్లి లింగయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మృగశిర కార్తె సందడి.. పానగల్ రోడ్డుపై చేపల కొనుగోళ్ల జోరు

నల్లగొండ బ్యూరో, జూన్ 7 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని పానగల్ రోడ్డు పై మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం ఒకరోజు ముందుగానే సందడి నెలకొంది. చేపలు తినడం ఆరోగ్యానికి మంచిదనే సంప్రదాయ విశ్వాసంతో ప్రజలు భారీ సంఖ్యలో చేపల మార్కెట్లకు తరలివచ్చి కొనుగోళ్లు చేపట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు వివిధ రకాల చేపలను కొనుగోలు చేస్తూ మార్కెట్ ప్రాంతాన్ని కిటకిటలాడేలా చేశారు. మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయనే నమ్మకం తెలంగాణలో చాలాకాలంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో చేపల వ్యాపారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వినియోగదారులకు చేపలను విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మృగశిర కార్తె సందర్భంగా చేపల కొనుగోళ్లు పెరుగుతుండగా, నల్గొండలో కూడా అదే ఉత్సాహం కనిపిస్తోంది. చేపల మార్కెట్లలో రద్దీ పెరగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, మృగశిర కార్తె వేడుకలకు నల్గొండ ప్రజలు సిద్ధమవుతున్నారు. పానగల్ రోడ్డంతా కొనుగోలుదారులతో కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.




## అరూర్ సర్పంచ్ ప్రజలను రెచ్చగొడుతూ..

# చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

- సిపిఎం డిమాండ్

**వలిగొండ: జూన్ 7 (వార్తా వేదిక సూర్య)** :ఆరూరు గ్రామంలోని బీసీ కాలనీలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని సిపిఎం నాయకులు అడ్డుకుంటున్నారని ప్రజలను రెచ్చగొడుతూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే మానుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. అరూరు గ్రామంలో సర్వేనెంబర్ 876,877లో ప్లాట్ నెంబర్ 87లో బూడిద మనమ్మ అనే మహిళ సిపిఎం పార్టీ కార్యకర్త తన తండ్రి సుంకిశాల యాదయ్య నుండి తనకు వివాహం సందర్భంగా భరణంగా వచ్చిన ప్లాటులో గత నాలుగు సంవత్సరాలుగా తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటూనే ఇంటి నిర్మాణం కోసం అనేక దఫాలుగా గ్రామపంచాయతీ కార్యదర్శికి మరియు ప్రస్తుత సర్పంచ్ సుక్క ముత్యాలకు పర్మిషన్ కు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ పర్మిషన్ ఇవ్వకుండా ఆమెపై వ్యక్తిగతంగా కక్ష పెంచుకొని వ్యవహరిస్తుండటంతో స్థానిక ఎంపీడీవో మరియు డీఎల్పిఓ,డిపిఓ, జిల్లా కలెక్టర్ గార్లకు అనేక దరఖాస్తులు పెట్టుకున్న సర్పంచ్ ఇవ్వకుండా అడ్డుకున్నాడని గత పది రోజుల క్రితం ఆమె నివాసం ఉంటున్న సొంత



స్థలం పక్కన నిర్మించ తలపెట్టిన మహిళా సంఘం భవనం కోసం ముగ్గు పోసిన సందర్భంలో మణెమ్మ ఇంటి స్థలం లోకి జరుగుతూ ముగ్గు పోయడం వల్ల ఆమె అడ్డుకోవడం జరిగిందని అయినప్పటికీ సర్పంచ్ ఉద్దేశపూర్వకంగానే అక్రమంగా ఆమె స్థలంలో ముగిపోసి గత రెండు రోజుల క్రితం ఆమె ఇంటి పరిసర ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంక్ మరియు నల్లా కలెక్షన్ విద్యుత్ కలెక్షన్ తోపాటు తన ఇంటి చుట్టూ నిర్మాణం చేసుకున్న రేకులను ధ్వంసం చేసి ఆమెపై దాడి చేసిన విషయంలో పరిశీలించడం కోసం వెళ్లిన సిపిఎం నాయకుల బృందాన్ని కొంతమంది తన అనుచరులతో దాడి చేసేందుకు పంపించాడని అయినప్పటికీ అక్కడ ఎలాంటి గొడవకు పాల్పడకుండా వెళ్లి రావడం జరిగిందన్నారు. అక్కడ నిర్మిస్తున్న మహిళా సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టకుండా సిపిఎం నాయకులు అడ్డుకుంటున్నారని తప్పుడు ప్రచారం చేస్తూ మహిళల్ని రెచ్చగొడుతూ అతడు చేస్తున్న చౌకబారు ప్రకటనలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని ప్రస్తుతం మణెమ్మ ఇంటి స్థల వివాదం కోసం మాత్రమే వెళ్ళామని మహిళా సంఘం భవన నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసం కాదని అన్నారు సర్పంచ్ తనకున్న విధులను దుర్వినియోగం చేస్తూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒక మహిళ ఇంటి మీదకి వెళ్లి తానే ప్రజలను మహిళలను ప్రోత్సహిస్తూ వాటర్ ట్యాంకు మరియు నల్ల కలెక్షన్, కరెంటు కలెక్షన్లను ధ్వంసం చేయించడం చట్ట విరుద్ధం కాదా!! సర్పంచ్ చట్టాన్ని ఉల్లంఘించడం కదా అని ప్రశ్నించారు!! ఇప్పటికైనా సర్పంచ్ సుక్క ముత్యాలు విచక్షణను కోల్పోకుండా సర్పంచ్ అనే బాధ్యతను గుర్తుంచుకొని వ్యవహరించాలని చదువుకున్న వ్యక్తిగా ఉండి తప్పుడు చౌకబారు ప్రకటనలు చేయించడం ప్రజలను,మహిళలను రెచ్చగొట్టడం ఆయన విజ్ఞతకు నిదర్శనమని సిపిఎంపై, సిపిఎం నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే గారు ఈ విషయంలో వెంటనే స్పందించాలని మహిళపై అన్ని రకాలుగా జరుగుతున్న దాడిని నిరోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం,సిపిఎం మండల కమిటీ సభ్యులు,కల్యూరి ముత్యాలు, కల్యూరి రామచందర్,కవిడే సురేష్,దొడ్డి బిక్షపతి,వేముల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో

# సాయిలు సేవలు మరువలేనివి

**మోత్కూరు, జూన్ 07 (వార్త వేదిక సూర్య):** ప్రైవేట్ విద్యారంగంలో పనిచేసిన ఉపాధ్యాయుడు నిలిగొండ సాయిలు సేవలు మరువలేవని శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు మారుపాక బిక్షపతి, శాఖా గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి అన్నారు. మోత్కూరు.మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు సాయిలు ఆదివారం అకాల మృతి చెందారు సాయిలు మృతదేహానికి శాలివాహన సంఘం, శాఖ గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిలు 40ఏళ్ళ క్రితమే మొదట్లో స్థానిక గీతా బాలమందిర్ ఉన్నత పాఠశాలలో చదువులు చెప్పారని, ఆ తదుపరి 1988లో విశ్వభారతి ఉన్నత పాఠశాల స్థాపనకు కీలక భాగస్వామిమై కొంతకాలం ప్రధానోపాధ్యాయులుగా కొనసాగారని తెలిపారు. ప్రైవేట్ విద్య రంగంలో సాయిలు 40 ఏళ్ల పాటు కొనసాగి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు సాయిలు ప్రేరణలో అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేతరాశి అంజయ్య, వివిధ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, దేవినేని అరవిందరాయుడు, పురుగుల రాములు, పుట్ట వేణు, పెండ్యాల రవి చందర్, బిట్ల ఆనంద్, పూర్వ విద్యార్థులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, భైరబోయిన కార్తీక్, పురుగుల శ్రీను, చో ల్లేటి సోమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మానస విద్యా మందిర్‌లో ‘2006-07’

# టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ ఆత్మీయ సమ్మేళనం

- 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై

గురువులు, శిష్యులు

**మోటకొండూరు, జూన్ 07 (వార్త వేదిక సూర్య ):** రెండు దశాబ్దాల కిందట ఒకే బెంచీపై కూర్చుని చదువుకున్న స్నేహితులు, అక్షరాలు నేర్పిన గురువులు మళ్లీ ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మండల కేంద్రంలోని మానస విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 2006-07 విద్యాసంవత్సరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల “20వ వసంత వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం” ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా, కోలాహలంగా జరిగింది. 20 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత స్నేహితులంతా ఒకరినొకరు కలుసుకోవడంతో సభా ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ అపురూప సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) సామ భూపాల్ రెడ్డి - నిర్మల దంపతులు, కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి - లత దంపతులు,బీఎంఆర్ఎస్ స్కూల్ ఫౌండర్ బొప్పిడి మల్లా రెడ్డి - సువర్ణ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. తమ జీవితంలో ఎంతటి ఉన్నత స్థానాలకు ఎదిగినా.. దానికి పునాది మానస విద్యా మందిర్ లో గురువులు నేర్పిన క్రమశిక్షణేనని విద్యార్థులు భావోద్వేగంతో కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 20 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తుపెట్టుకుని, ఇంతటి గౌరవాన్ని అందించిన శిష్యుల ప్రేమను చూసి కళ్లల్లో ఆనందబాష్పాలు వస్తున్నాయని, విద్యార్థులంతా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ ఆత్మీయ వేడుకల్లో ఉపాధ్యాయులు



మదార్, ఆర్. శ్రీనివాస్, గోపాల్, రాధాకృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్ మరియు పూర్వ విద్యార్థులు హరీష్, మధు, నరేష్, సుష్మా, దివ్య, న్యామత్ తో పాటు వారి కుటుంబ సభ్యులు, సహచర విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

# మోత్కూరు- రాజన్నగూడెం రోడ్డుపై మరమ్మతులు చేపట్టాలని బారాస రాస్తారోకో



**మోత్కూరు, జూన్ 07 ( వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని బి.ఎస్. ఎల్.ఎన్ టవర్ నుండి రాజన్నగూడెం వరకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బారాస నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బారాస పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరుబిబి భువనగిరి రహదారిపై సుమారు అరగంట సేపు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బారాస నాయకులు మాట్లాడుతూ, గత బారాస ప్రభుత్వ హయాంలో 2023లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హయాంలో మోత్కూరు రాజన్నగూడెం డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5.80 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ అదే పనులకు మళ్లీ శంకుస్థాపన చేసి ప్రచారం చేసుకున్నారని,తప్పా రెండున్నరరేళ్లు గడిచినా పనులు మాత్రం పూర్తి కాలేదన్నారు.ప్రతిరోజు ఇదే రోడ్డుపై ప్రయాణించే ఎమ్మెల్యేకు ప్రజల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ రోడ్డు.పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని,లేనియెడల ప్రజలతో కలిసి ఆందోళనలు కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ అధ్యక్షులు జంగ శీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, రైతు బంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య,3వ, వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, ఎస్సీ ఎస్టి మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి, మండల, పట్టణ నాయకులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, కూరెళ్ళ పరమేష్, జంగ శివ, మొరిగాల శ్రీను, వెంకన్న, కోక బిక్షం, చేతరాశి వెంకన్న, లోతుకుంట స్వామి, అన్నం దాసు విద్యాసాగర్, తాటి లక్ష్మణ్, పోన్నెబోయిన మత్స్యగిరి, జంగ సతీష్, కూరెళ్ళ రమేష్ , దాసరి నవీన్, చుక్క అశోక్, కొంపల్లి మల్లేష్, బోడ భాస్కర్, పసునూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అనుబంధ నాయకులపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి

**మోత్కూరు, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ):** విద్యార్థి, యువజన, మహిళ సమస్యలపై న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న తమ నాయకులపై ఆర్ఎస్ఎస్ గూండాలు దాడి చేశారని ఈ దాడిని సిపిఐ జిల్లా కమిటీ పక్షాన తీవంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మోత్కూరులో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును హరించేందుకు




ప్రజాస్వామ్య ఉద్యమాలను భయ భ్రాంతులకు గురిచేయడానికి బిజెపి అనుబంధ సంస్థలలైన ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహిస్తున్న తమ విద్యార్థి యువజన అణిచివేసే బిజెపి కుట్రలను దేశ ప్రజలకు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యమాలను అణిచివేసే కుట్రలను బిజెపి వెనక్కి తీసుకోవాలని,తాము తలుచుకుంటే బిజెపి అడ్రస్ కూడా ఉండదని, దాడి చేసిన ఆర్ఎస్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ లు మాట్లాడుతూ జూన్ 15 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని విద్యార్థులకు అనుగుణంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నెలలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మూడో మహాసభలు యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎండి రహీం, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బద్దుల శ్రీనివాస్, కోశాధికారి సుద్దాల సాయికుమార్, జిల్లా నాయకులు మారోజు నర్సింహ్మ చారి, అల్లంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను పంపిణీ చేయాలి

- బట్టుపల్లి అనురాధ

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

**వలిగొండ: జూన్ 7 (వార్తా వేదిక సూర్య ) :** రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను పంపిణీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయ ఏరియాలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఒకవైపు పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలతో పాటు కూరగాయలు పప్పు ధాన్యాలు వంటనూనె లాంటి అనేక నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలను ముఖ్యంగా మహిళలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు ప్రభుత్వం వెంటనే ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తూ రేషన్ షాపుల ద్వారా కేవలం బియ్యం మాత్రమే కాకుండా 14 రకాల నిత్య జీవితానికి అవసరమైన ఇతర నిత్యవసర వస్తువులను కూడా రేషన్ ద్వారా అందిస్తే సామాన్యుల ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని వెంటనే ప్రభుత్వం 14 రకాల వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని పేదలపై పెరిగిన ధరల భారాన్ని తగ్గించాలని నిత్యం పెరుగుతున్న ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిన తరుణంలో.. ప్రభుత్వం కేవలం బియ్యం ఇచ్చి చేతులు దులుపుకోకుండా, గతంలో లాగే నిత్యవసర వస్తువులన్నింటినీ రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా లేదా రాయితీ ధరలపై అందించాలని. అర్హులైన పేదలందరికీ తక్షణమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సరుకులను,సరైన కొలతలతో పంపిణీ చేయాలని సామాన్యుడి సంక్షేమమే ధ్యేయంగా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన 2500 రూపాయలు హామీని వెంటనే నెరవేర్చాలన్నారు ప్రభుత్వం ఏర్పడి



మూడు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మాత్రం మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయల హామీని విస్మరిస్తుందని వెంటనే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి ప్రభుత్వం ఇస్తానన్న 12 వేల రూపాయల హామీని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు ఇప్పటికైనా వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి శీలం ఇందిర, సహాయ కార్యదర్శి కూర మంగమ్మ, పట్టణ నాయకులు వేముల లలిత,సిర్పంగి స్వప్న,శోభ,పద్మ,బేబీ,స్వప్న, పద్మ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

https://epaper.vaarthavedhikasurya.com
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి
సోమవారం, జూన్ 7, 2026
సంపుటి : 2, సంచిక : 19
Follow:




# శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**యాదగిరిగుట్ట జూన్ 7 (వార్త వేదిక సూర్య) :** శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ఉదయం అభిషేక సేవలో పాల్గొని దర్శించుకున్నారు . ఆలయానికి వచ్చిన కేంద్రమంత్రిని ఆలయ సాంప్రదాయ ప్రకారం కార్యనిర్వణాధికారి భవానీ శంకర్ మరియు అర్చకులు స్వాగతం పలికారు.దర్శనానంతరం కేంద్రమంత్రికి ప్రసాదము , శ్రీ స్వామి వారి మోమెంటోను ఆలయ కార్యనిర్వహణాధికారి అందచేశారు. ఆలయ అర్చకులు వీరికి ఆశీర్వచనం చేశారు.

# పల్లెలంటే అంత నిర్లక్ష్యమా.. గ్రామీణ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించరా..

**- అధికారులు ప్రజా ప్రతినిధులపై గ్రామీణ ప్రజలు ఆగ్రహం**



**మోత్కూరు జూన్ 07 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పల్లె ప్రజలకు సరైన బస్సు సౌకర్యాలు లేక త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పనకబండ, రాగిబావి, ముషిపట్ల , దాచారం, సదర్శాపురం గ్రామాలకు టెక్నాలజీ లేనప్పుడు సుమారు 30 ఏళ్ల క్రితం నుంచే బస్సులు నడిచిన ఆర్టీసీ బస్సులు 7 ఏళ్ల క్రితం వరకు కరోనా మూలంగా పూర్తిగా రద్దు చేశారు. తద్వారా ఈ గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగస్తులు ప్రతిరోజు అష్ట కష్టాలు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, పట్టణాలకు చేరాలన్నా త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం, నగరాలు ప్రధాన రోడ్లకే పరిమితమైందా అనే ప్రశ్న గ్రామీణ మహిళలు వ్యక్తం అవుతుంది. ఆయా పల్లెలకు బస్సులు నడపకపోతే ఈ పథకం ప్రయోజనం గ్రామీణ మహిళలకు ఏలా అందుతుందని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల ప్రజలు పలుమార్లు అధికారులకు వినతి పత్రాలను అందజేసిన ఎలాంటి స్పందన కనిపించడం లేదని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని మాదిరిగానే గ్రామీణ ప్రాంతాలకు యధావిధిగా బస్సులు నడిపించే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**పనకబండ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలి**

**- మాజీ సర్పంచ్ సూధగాని పాండు**



మండలంలోని పనకబండ గ్రామానికి టెక్నాలజీ లేనప్పుడే సుమారు 30 ఏళ్ల క్రింద నుంచి బస్సు సౌకర్యం ఉండేది. కరోనా మూలంగా గ్రామీణ ప్రాంతాలలో నడిచే బస్సులన్నీ ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తద్వారా పల్లెలకు బస్సులు రాక ఏ ఊరికి వెళ్లాలన్నా తమ గ్రామం నుండి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోత్కూరు కు వచ్చి వెళ్ళవలసి పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలను అందజేసిన ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పనక బండతో అన్ని గ్రామాలకు బస్సు కల్పించాలి.




## త్రెడ్ పోచంపల్లి చేనేత వస్త్ర ప్రదర్శనకు

# చివరి రోజు సందర్శకుల తాకిడి

**(యాదాద్రి భువనగిరి బ్యూరో )**

**జూన్ 7 వార్తా వేదిక సూర్య :** పోచంపల్లి చేనేత వస్త్ర కళాకు ప్రత్యేక గుర్తింపు ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజు ముగింపు కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి చేతుల మీదుగా ఎగ్జిబిషన్ లో స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరిగింది.

త్రెడ్ పోచంపల్లి హైటెక్స్‌లో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర్శనకు మూడు రోజుల పాటు సందర్శకులు భారీగా తరలివచ్చారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాలు, పోచంపల్లి ప్రత్యేక ఉత్పత్తులు, చేతి వృత్తిదారుల కళాఖండాలను ఆసక్తిగా వీక్షించి కొనుగోలు చేశారు.ప్రదర్శనలో మహిళలు, యువత, ఉద్యోగులు, చేనేత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోచంపల్లి చేనేతకు ఉన్న ప్రత్యేకతను ప్రతిబింబించే చీరలు, డ్రెస్ మెటీరియల్స్, హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులు, సంప్రదాయ హస్తకళ వస్తువులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా







పలువురు సందర్శకులు మాట్లాడుతూ, చేనేత ఉత్పత్తులను నేరుగా తయారీదారుల నుండి కొనుగోలు చేసే అవకాశం లభించడం సంతోషకరవ ుని పేర్కొన్నారు. ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా చేనేత కార్మికులకు ప్రోత్సాహం లభించడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు .మూడు రోజుల పాటు విజయవంతంగా సాగిన ఈ చేనేత వస్త్ర ప్రదర్శనకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రదర్శనలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సందర్శకులు నిర్వాహకులను కోరారు. చేనేత రంగాభివృద్ధికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జడ్పీ సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏడి జౌళి చేనేత అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే ఆకాశాన్నంటుతున్న ధరలు..

**- 10న 'చలో కలెక్టరేట్' ధర్నాను విజయవంతం చేయండి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి!**

**మోటకొండూరు, జూన్ 07 (వార్త వేధిక సూర్య):-** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల దేశంలో సామాన్యుడి బతుకు భారంగా మారిందని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఈనెల 10వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన “జిల్లా కలెక్టరేట్ ముట్టడి/ధర్నా” పిలుపులో భాగంగా, ఆదివారం నాడు మోటకొండూరు మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సిపిఐ నాయకులతో కలిసి ఆయన అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యం వాడుకునే పప్పు, ఉప్పు, నూనె, చివరకు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జేబులకు చిల్లులు పెడుతున్నాయని మండిపడ్డారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న మోదీ ప్రభుత్వం.. పేద, సామాన్య ప్రజలపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైంద న్నారు. సామాన్యుడి ఆదాయాలు పెరగడం లేదు కానీ, వంటింటి ఖర్చులు మాత్రం రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.అడ్డు అదుపు లేని ధరల



పెరుగుదలతో సామాన్యులను లూటీ చేస్తున్న బీజేపీ పాలనకు వ్యతిరేకంగా, ప్రజల పక్షాన పోరాడటానికి సిపిఐ సిద్ధమైందన్నారు. ధరలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న చేపట్టే 'చలో కలెక్టరేట్' ధర్నాను జయప్రదం చేయాలని, ఇందులో అన్ని వర్గాల ప్రజలు, కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, బొలగాని అశోక్, రేగు పాండు, జీవికలపల్లి గణేష్, ఏఐవైఎఫ్ (అధ్యక్ష, కార్యదర్శులు బీరకాయల మధు, గొట్టిపాముల సునీల్, గిరబోయిన సుదర్శన్, గట్టికొప్పుల శ్రీధర్ మరియు సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె ఎఫెక్ట్

**- చేపలకు పెరిగిన భలే డిమాండ్**



**మోత్కూరు , జూన్ 07.(వార్తా వేదిక సూర్య ):** ఈ నెల 8న మృగశిర కార్తె ప్రారంభం కానున్న నేపథ్యం లో చేపలకు భారీ డిమాండ్ పెరిగింది మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఉదయం నుంచే ప్రజలు పెద్దఎత్తున చేపలు కొనుగోలు చేస్తున్నారు. సోమవారం మృగశిర కార్తె ప్రారంభం కావడంతో ఆదివారం.చేపల కూర వండి తినేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీంతో సాధారణంగా కిలో రూ.150కు విక్రయించే చేపల ధర ప్రస్తుతం రూ.200కు చేరింది. డిమాండ్ మరింత పెరగడంతో సోమవారం కిలో చేపలను రూ.250 చొప్పున విక్రయించే అవకాశం ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. మృగశిర కార్తె ప్రారంభమైన రోజున చేపలు తింటే దమ్ము, ఆయాసం వంటి సమస్యలు తగ్గి ఆరోగ్యంగా ఉంటారనే నమ్మకం ప్రజల్లో ఉంది. దీంతో ప్రతి ఏడాది ఈ సమయంలో చేపల విక్రయాలు గణనీయంగా పెరుగుతుంటాయి. అలాగే మృగశిర కార్తె రోజున రాత్రి భోజనం అనంతరం పాలింగం తీసుకోవడం స్థానిక ఆనవాయితీ. అల్లం, ఎల్లిపాయ, బెల్లంతో ఘాటుగా తయారు చేసే ఈ పాలింగం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వెనుకటి ( అప్పటి ) పెద్దలు చెబుతున్నారు.

# బాల్య స్నేహితురాలికి ఆర్థిక చేయుత

**మోత్కూరు, జూన్ 07 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005బిబి2006 పదో తరగతి చెందిన బ్యాచ్ కు ఆత్మకూరు (ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ముప్పిడి సుజాత భర్త డయలిసిస్ తో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఆదివారం ఆ విషయాన్ని తెలుసుకున్న పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తమ స్నేహితులు సుజాత అత్తగారు ఊరైన వేములకొండకు వెళ్లి కందుకూరి సుజాత ను కలిసి ఆమెకు రూ. 20.000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు కూరెళ్ళ రాజశేఖర్, ఎడ్లయాకు, బుంగపట్ల మహేష్ కడమంచి ధనుంజయ్ గొలుసుల శేఖర్ కందుల కవిత




తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన రాగిబావి-మోత్కూరు రోడ్డు

# ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**మోత్కూరు, జూన్ 07 (వార్త వేదిక సూర్య):** గత వర్షాకాలంలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో మండలంలోని రాగిబావి గ్రామానికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. రాగిబావి నుండి మోత్కూరుకు వెళ్ళే ఈ రోడ్డుపై ప్రయాణం రోజురోజుకూ భయంకరంగా మారింది .కాలం మారుతున్న రోజులు గడుస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గత ఏడాది కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంతో రహదారి పలు చోట్ల కోతకు గురైంది. ప్రధానంగా పనకబండ గ్రామం దాటిన తర్వాత గుడి సమీపంలో రోడ్డు పక్కనే సుమారు 10 అడుగుల లోతైన గొయ్యి ఏర్పడింది. రహదారి వెడల్పు తగ్గిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానికొకటి దాటుకోవడం కష్టంగా మారింది. వాహనదారులు పక్కకు తప్పుకునే ప్రయత్నంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు చెబుతున్నారు.అసలే మూలమలుపులు అధికంగా ఉండే ఈ మార్గంలో రాత్రి సమయంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాగిబావి గ్రామానికి చేరుకోవాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.వర్షాకాలం మళ్లీ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలని రాగిబావి ప్రజలు కోరుతున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**